# మంచి మనిషి

రచన:
శ్రీ జి. ఎస్. కె. సాయిబాబా.

---

అంతవరకూ ఫ్రాన్సీ కోట్లో కూర్చుని అమ్ముకుంటున్న రాజకుమార్ దూరంగా నడిచివస్తున్న అందాలసుందరినీ చూసి పట్టుకట్టేశాడు. హెయిర్ ఒకసారి సర్దుకుని ఆమెను వెంబడించసాగాడు. కొంతదూరం జరిగింది. ఆమె హఠాత్తుగా వెనుదిరిగి ఆగింది. ఆమెను సమీపించాడు.

'మిస్టర్!'

'ఏం మిస్?'

'ఎందుకిలా నావెంట పడ్డారు? సీరియస్‌గా అడిగింది.

'అందమైన యువతి కంటబడ్డాక వెంటబడకుండా వుంటారా?'

'అంత అందమైన దాన్నా?'

'నిజం! తాజ్‌మహలంత అందం!'

'షటప్!'

'థాంక్యూ! మీ పేరు?'

'ఎందుకు?'

'ఇంత అందాల రాశికి ఇంకెంత అందమైన పేరుంటుందోనని! మిమ్మల్ని చూశాక నాకళ్లు పుణ్యం చేసుకున్నాయి.

'మిస్టర్! భగవంతుడు కళ్ళిచ్చింది పుణ్యక్షేత్రాలు చూడటానికి కాని అందమైన ఆడపిల్లల్ని చూసి గుటక వెయ్యమని కాదు!'

'నిజం! మేడం! కాని ఏ వయసులో అవి ఆ వయస్సులో జరగాలి. అంతవరకూ రక్తికొచ్చే ఈ వేధవకోతి మనసు ముక్తిమార్గం పట్టదు!'

'భలే తమాషాగా మాట్లాడుతారే!'

'మీకంటేనా?' ఏమనుకోనంటే ఒక్క మాట?'

'ఏమిటది? ......'

'అలాపార్కుకొకసారి వస్తారా?'......

'అంటే?...

'అబ్బే సదుద్దేశమే! నమ్మకం వుంటేనే! ఏ అఘాయిత్యం జరగదని మాటిస్తున్నా.'

సరే! పదండి!'

యిద్దరూ పార్కుకేసి దారి తీసారు. దారిలో ఒకరినొకరు పలకరించుకోలేదు. మౌనంగా రోడ్డు కొలుస్తూ పార్కు చేరారు. ఆమె మనసులో జరగబోయేది వూహించుకుంటూంది. ఒక చక్కని పొదరింట ఎదురెదురుగా కూర్చున్నారు.

అక్కడక్కడ జంటలు కూర్చున్నారు, దూరంగా పిల్లలు ఆడుకుంటున్నారు. చల్లని సాయంత్రపు గాలులు వీస్తున్నాయి. పార్కులో జంతువుల ఆకారంలో కత్తిరించిన క్రోటన్సు మనోహరంగా వుంది.

'చూడండి మిస్!......'

'సుందరి!'......అందిచ్చింది.

'సుందరి! బ్యూటిఫుల్ నేమ్. మీ రంతో చక్కనివారు. చదువుకున్నారు. వుద్యోగం చేస్తున్నారు. చాలా రోజులనుండి మిమ్మల్ని పరిశీలిస్తున్నాను. ఎందుకనో మీ కనులో కాంతులులేవు, ఏదో ఆవేదన లీలగా కనుపిస్తుంది. ఎందుకు? నేను మీ ఆత్మీయుడ్ననుకోండి. మీ బాధ నాతో చెప్పరూ?

'చెప్పినందువల్ల బాధ హెచ్చవుతుంది కాని తగ్గదుగా?'

---

ఈ వరూధిని ద్వారా లోకానికి చెప్పి తన రచనకు ఎంతో పుష్టిని చేకూర్చుకుంటాడు.

'దేవుడు' పదాన్ని జాషువ కవిగారు ఎంతో కమనీయంగా చమత్కరించారు. సృష్టి, స్థితి, లయకారకు డెవరన్న వివాదు వచ్చింది. పూర్వం ఎవరైంది తేలలేదు, కొందరు బుద్ధిమంతులున్నారుట 'దేవుడు' అని; అంటే 'ఎవరైంది జాగ్రత్తగా పరిశీలించి తెలుసుకోండి' అని మరికొంత కాలం జరిగింది. సృష్టి, స్థితి, లయకారకు డెవరో తేలలేదు. 'మళ్ళీ దేవుడు' అన్నారు పెద్దలు. ఆనాటినుండి యీనాటివరకు ఆ సృష్టి, స్థితి, లయకారకు డెవరో తేలలేదు. ఈనాటికి కూడా 'దేవుడు' అంటూనే ఉన్నారు. చివరకు ఆ 'దేవుడు' అన్నపదం ఆసృష్టి, స్థితి లయకారకుడికే పర్యాయపదంగా నిలబడి స్థిరపడిపోయింది. ఆ దేవుడే దేవుడు అన్నారు.

'నిజమే! కానీ హృదయంలో రగిలే వేదన మరొకరితో చెపితే శాంతి కలుగుతుంది. హృదయం తేలికవుతుంది'

నిజమే! మీరెవరో నాకు తెలియదు. నేనెవరో మీకు తెలియదు. కానీ నాయెడల మీరు చూపుతున్న ఆత్మీయతకు ముగ్ధురాల్నవుతున్నాయి. మీవంటివారికి నాబాధ చెప్పలేకుండా వుండలేను.

మా తల్లి దండ్రులు బీదవారు. రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం. అటువంటి పరిస్థితుల్లో నేను పెద్దమనిషయి వారిగుండెలపై కుంపటయ్యాను. ఎన్నో సంబంధాలు చూశారు. కానీ అన్నీ కట్నాలవద్దే ఆగిపోయాయి. బ్లాకు మార్కెట్ కంటే విపరీతంగా పెరిగిపోయింది కట్నాలబజారు, నాకు పెళ్ళిచెయ్యలేనేమో మనే దిగులుతో మంచం పట్టారు నాన్న. మా అవసలు తెలుసుకున్న మేనమామ కానీ కట్నం తీసుకోకుండా నన్ను పెళ్ళి చేసుకున్నాడు. మా పాలిటి దేవుడయాడు కానీ విధి వికటాట్టహాసం చేసింది. మా దంపతులను చూడలేకపోయింది. పనిమీద క్యాంపు వెళ్లిన నా భర్త ట్రైన్ ఆక్సిడెంట్ కి గురయిపోయాడు. నా పసుపుకుంకుమ చెరిగిపోయింది, యిది చూడలేని కన్నతండ్రి ఆ వేదనతో కన్ను మూశాడు. కుటుంబానికి నేనే దిక్కు, అమ్మను పోషించే బాధ్యత నామీదపడింది. టీచరు ట్రైనింగ్ పూర్తిచేసి, ఈ వూర్లో వుద్యోగం చేస్తున్నాను అంది కారే కన్నీటి బిందువులు తుడుచుకుంటూ.

'అబ్బ! ఎంత విషాద గాథ! నిట్టూర్చాడు రాజకుమార్! నాపేరు రాజకుమార్, కలిగిన కుటుంబీకుడ్ని. నా అన్నవారెవరూ లేరు. బోలెడు ఆస్తి. బి. ఏ చదివాను. ఈ దేశంలో గ్రాడ్యుయేట్స్ కి వుద్యోగాల్లేవు. అందుకే స్వంతగా ఫ్యాన్సీ కొట్టుపెట్టి నడుపుతున్నాను. సుందరీ! మీ కథ విన్న తరువాత నేను మీ భాగస్వామిగా కాకూడదా అనే ఆలోచనే వచ్చింది. మిమ్మల్ని వివాహం చేసుకుంటాను. ఏమంటారు? మీ అమ్మగార్ని కూడా కనుక్కోండి!

రాజకుమార్ మాటలకు కన్నీటి భాష్పాలు జల జల రాలసాగాయి. సుందరికి.

కంగారుపడ్డాడు. సుందరీ! ఏమిటిది? నేనన్నమాటలకు బాధకలిగిందా? నిన్ను కించపరిచానా? అయితే నన్ను క్షమిం......

చేతిలో నోటినిమూసింది. లేదు! ఆ ఆనంద భాష్పాలు, మీ విశాలహృదయానికి నా జోహారు. ఆమె శృతి మెత్తనిచేయి నిమరకాగాడు సిగ్గుపడి చటుక్కున చేయి తీసుకుంది.

తలంటిన కురులు గాలి కెగురుతున్నాయి. తెల్లని శరీరం_యవ్వన గిరులు మరులు గొల్పుతున్నాయి. అజంతా శిల్పంలా కూర్చుంది. కళ్లు నీలాలై మెరుస్తున్నాయి.

సుందరీ! అంటూ దగ్గరకు తీసుకుని మనసారా. కౌగలించుకున్నాడు. గువ్వలా వొదిగిపోయింది అనిర్వచనీయమైన ఆనందం తన్మయత్వంలో అనుభవించ సాగిం. ఆమె కురులు నిమురుతూ ముద్దిడుకున్నాడు. హంస తూలికా తల్పంలా వున్న ఎట్టివారి పాలిటి కల్పవృక్షమయింది, మొదటి సమాగమం పంచభూతాల సాక్షిగా జరిగింది. కాసేపటికి మత్తువీడిన సుందరికి తాము చేసింది గుర్తొచ్చి కంపించి పోయింది. కనువెర్రబారాయి.

'ఎంతపనిచేసావ్ కుమార్! నీ మొగబుద్ధి పోనిచ్చుకున్నావు కాదు! నీ అవసరాలకై నా జీవితంతో ఆటలు ప్రారంభించావు. ఛీ! నీ మొహం చూడకూడదు. చరాలున లేచి పిలుస్తున్నా వినిపించుకోకుండా వెళ్ళిపోయింది.

బడివదలగానే బైటపడి శ్వాసావాయువులు పీల్చుకుంది సుందరి. చెమట తుడుచుకుని బైటకొచ్చింది. బైట నిలబడునున్న రాజకుమార్ ని చూసి మొహంప్రక్కకు తిప్పుకుంది.

'సుందరీ! పిలిచాడు,

తనని కాదన్నట్టు వూరుకుంది. మరోసారి పిలిచాడు. ప్రక్కకి చేరాడు. నన్ను క్షమించు సుందరీ! పొరపాటయింది, వుద్రేకానికి లోనయి అఘాయిత్యం చేసాను.

'పొరపాటయాక ప్రతి మగవాడనేమాట యిది!'

'పోనీలే! అంతే అర్థం తీసుకున్నావన్న మాట. రిక్షా! పిలిచాడు. రిక్షావచ్చింది. సుందరి నామీద నమ్మకముంటే నాతోరా! లేదా......'

'సరే లెండి! జరిగితే కొన్నిటికంటేఎక్కువ కాదుగా! ......అంటూ రిక్షా ఎక్కింది. రిక్షావాడితో ఏదో చెప్పాడు. రిక్షా వేగంగా కదిలి రిజిష్ట్రారు ఆఫీసుముందు ఆగింది. అది చూసి సుందరి మొఖం వికసించింది.

కాస్సేపటికి సంతకాలు చేసి భార్యాభర్తలుగా బైటకొచ్చి రిక్షా ఎక్కారు రిక్షా కదిలింది.

కోపం పోయిందా! అడిగాడు కుమార్, బుంగమూ బెట్టింది సుందరి.

కొన్ని సంఘటనకే నన్నో ధుర్మార్గుడిగా చూశావు కదూ!......మరి యిప్పుడో!......

మీరు 'మంచి మనిషి'! అందుకే నా జీవితంలో ఆదినం జ్యోతులు వెలిగించారు. మీ అర్ధాంగిగా కష్టసుఖాలో పాలు పంచుకోవటానికి అవకాశం కల్పిస్తుంటే [illegible]

# పాపం ప్రకాశం

రచన: శ్రీమతి ఎస్. కనులకుమారి

సాయంత్రం సుమారు నాలుగున్నర అవుతుంది. దినకరుడు తన ప్రతాపాన్ని చూపడం ఇక సాధ్యం కాదనేమో హిమకరునికి తావిస్తూ తాను తప్పుకుంటున్నాడు. ఆ సమయంలో ఎండ ఎంతో అందంగా, హాయిగా ఉంటుంది.

ప్రకాశ్ చేతిలో పుస్తకం పట్టుకుని పడక కుర్చీలో కూర్చుని కాగితాలు తిరగేస్తున్నాడు. ఆ వాతావరణం అతనికి చాలా ఆనందాన్ని కలిగిస్తుంది. పుస్తకం మీద దృష్టి అయితే ఉంది గాని మనసు వేరే విషయాలమీద పరిభ్రమిస్తోందని చూడగానే తెలుస్తోంది. అతనికి ఆలోచనలన్నీ జయ చుట్టూ తిరుగుతున్నాయి.

ముందు రోజు సాయంత్రం ఏవో నోట్సుకోసం రఘుతో కలిసి వాళ్ళింటికి వెళ్ళాడు.

వీధి గుమ్మంలో కాలు పెట్టేసరికి ఒక అపురూప సౌందర్యవతి వారపత్రిక చేతబట్టి వయ్యారంగా పేముకుర్చీలో కూర్చుని దీక్షగా చదువుతోంది.

'ఈమె ఎవరు? ఇంతకు ముందెన్నడూ చూడలేదు! ఎవరై ఉంటుంది' అని ఆలోచనలో పడ్డాడు.

అతని సందేహం కనిపెట్టినట్లు 'ఈమె మా సిస్టర్! పేరు జయలక్ష్మి! ఇన్నాళ్ళు మా చినాన్నగారింట్లో ఉండి పి. యు. సి. వెలిగించి ప్రస్తుతం వీక్లీలు, మంత్లీలు బట్టడమే ఉద్యోగం'! అన్నాడు రఘు.

'ఓహో! అలాగా నమస్కారం!'

'నమస్కారం! అంటూ మెరుపు తీగెలా ఆమె లోనికి వెళ్ళిపోయింది.

---

బురదలో పుట్టిన పంకాన్ని. మీరు దేవుడు శిరస్సు నలంకరించారు అంది సుందరి. అన్ని బిరుదులే!...భరించలేను!...కొన్ని తిట్లు తిట్టు! అన్నాడు నవ్వుతూ.

'అబ్బె! పూరుషుందురూ! నాదైవం మీరు! అలాచేస్తే కళ్లుపోతాయి! అంది!

నిజం! అంటూ దగ్గరికి లాక్కోబోయాడు. 'తప్పు యిది రిక్షా అని చుట్టూ చూపింది సుందరి.

10 ని॥ అనంతరం, 'తీసికోండి' అంటూ రెండు కాఫీ కప్పులతో ప్రత్యక్షమయింది!

'థ్యాంక్స్' ప్రకాశం.

'నో మెన్షన్' జయ.

ఇంతకీ వీడిని నాకు పరిచయం చేయలేదు కదూ? నా క్లాస్‌మేట్‌లే! పేరు ఏదో చాలా పెద్దదిగాని, చివరికి మిగిలేది ప్రకాశం అని, మాత్రమే! చదువులో కాలేజీ ఫస్టు, ఇక పరీక్షలకి మాకు గురుత్వం వహిస్తారు అంటే నాచేత పాఠాలు బట్టీ పట్టిస్తాడన్నమాట!

'అమ్మయ్య! అయిందా ఉపన్యాసం. పాపం అలసిపోయావు ఈ కప్పు కాఫీ కూడ తాగేయి. అంతగా అయితే నే నేదే హోటల్‌లో తాగుతాలే' నవ్వుతూ అన్నాడు ప్రకాష్!

ముసిముసిగా నవ్వుతూ లోనికి వెళ్లిపోయింది. జయ.

* * * *

నోట్సు తీసికుని ఇంటికి చేరిన ప్రకాశం ఇంకా ఆ అందమైన జయ గురించే ఆలోచిస్తున్నాడు. ఎంత అందమైన ముఖం! సన్నని నడుము, సన్నగా నాజూగ్గా పాలరాతి విగ్రహంలా ఉండే జయని చూస్తే ఎటువంటి వారికైనా మనసు చలిస్తుందేమో? అనుకుంటున్న ప్రకాశానికి 'అటువంటి ఆలోచనలు నీకు తగవు, నీ పరిస్థితి మరిచావా?' అంటూ మనసు హెచ్చరించింది. ప్రకాశం సామాన్య కుటుంబం. తల్లీ రాజమ్మ, చెల్లెలు లలిత, అనికీ, సునికి ఇద్దరు తమ్ములు ఉన్నారు. కొడుకు పరీక్ష పాసై తనని ఉద్ధరిస్తాడని ఆ తల్లి ఆశ.

ఎస్. ఎల్. సి. పాసయిన లలిత ఇరుగు పొరుగువారి బట్టలుకుట్టి, ఆ వీధిలో నలుగురికి ప్రైవేటు చెప్పి కొంత సంపాదిస్తుంది. తండ్రి మరణించాక అతని నిజాయితీని గుర్తుంచుకుని కొంత డబ్బు అదనంగా ఇచ్చాడు యజమాని, ఆ డబ్బు బ్యాంకిలో వేసి, ఆ వచ్చే వడ్డీ డబ్బుతోటి, తను సంపాదించే దానితోటి క్లుప్తంగా సంసారం సాగిస్తున్నారు వాళ్లు. అదీ కాక తన చదువు,తన తమ్ముళ్ళ చదువులు ఇవన్నీ గుర్తుకి వచ్చిన ప్రకాశం అన్యమనస్కంగానే పక్క చేరాడు.

* * * *

మర్నాడు ప్రకాశ్ భోంచేస్తుంటే తల్లి ప్రక్కనే వచ్చి కూర్చుంది.

'ఏంటమ్మా విశేషం!' తల్లి పని లేకపోతేగాని ఆ సమయంలో అలా రాదని తెలుసు.

ఒరే! పాపం లలిత ఇంకెడు చాకిరీ చెయ్యలేక పోతున్నాది! నేనో ముసలయి మూల కూర్చున్నా!

'అయితే నేను రేపట్నించి వంట మొదలెట్టనా...